భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

సీఎస్‌పురం(పామూరు): వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని అయ్యలూరివారిపల్లెలో శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి ఆలయంలో మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో, భైరవకోన త్రిముఖదుర్గాదేవి, కామాక్షీసమేత చంద్రమౌళీశ్వ ఆలయంలో ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అయ్యలూరివారిపల్లెలో సర్పంచ్ ముత్యాల భారతి, నారాయణరెడ్డి దంపతులు వస్త్రాలు సమర్పించారు. మిట్టపాలెంలో స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, తిరుమలనాథస్వామి ఆలయాల చైర్మన్ చలమయ్యనాయుడు పాల్గొన్నారు.

పామూరు: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఉత్తరద్వార దర్శనార్థం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల దర్శనం చేసుకున్నారు. స్థానిక మదన వేణుగోపాలస్వామి, వరదరాజస్వామి, వల్లీసమేత భుజంగేశ్వరస్వామి, సత్యనారాయణ స్వామి, అయ్యప్ప, సాయిబాబా, కన్యకాపరమేశ్వరీదేవి, మహాలక్ష్మమ్మ దేవాస్థానాలతో పాటు మండలంలోని పలు దేవాలయాల్లో ఆలయ అర్చకులు నారాయణం సత్యబాబు, గోపాలాచార్యులు, మహంకాళి శివప్రసాద్‌లు అభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. స్వామివార్ల ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు. గుర్రం వెంకటేశ్వర్లు, పశుపులేటి రఘురాం, కావిటి సుబ్బయ్య పాల్గొన్నారు.



మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో రథోత్సవం

పీసీపల్లి: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేశారు. పెదయిర్లపాడు మల్లేశ్వర స్వామి ఆలయం, పెద అలవలపాడు ఉమామహేశ్వరస్వామి, లింగాల కొండ ఆలయం, పీసీపల్లిలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

కనిగిరి రూరల్: వైకుంఠ ఏకాదశి వేడుకలను కనిగిరిలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. స్థానిక బొడ్డు చావిడి వద్ద, వెంకటశ్వరస్వామి గుడిలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనంలో విష్ణుర్తిని, శ్రీదేవి, భూదేవి సమేత బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై కె.మాధవరావు ప్రత్యేక పూజలు చేశారు.



పామూరు మదన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్న భక్తులు



సింగరాయకొండ: అమ్మవారికి తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం



కొండపి మండల కె. ఉప్పలపాడులో శివునికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుల నియామకం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన విభాగం ఆరు మండలాల అధ్యక్షుల జాబితాను కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం విడుదల చేసింది. కనిగిరి అర్బన్ యువజన విభాగం అధ్యక్షునిగా ఎస్‌కే రసూల్, పామూరు మండల యువజన విభాగం అధ్యక్షునిగా యాదాల వెంకట సాయి కిరణ్, హెచ్‌ఎంపాడు యువజన విభాగం అధ్యక్షునిగా భవనం కృష్ణారెడ్డి, సీఎస్‌పురం యువజన విభాగం అధ్యక్షునిగా బొర్రాజు రమణయ్య, వెలిగండ్ల యువజన విభాగం అధ్యక్షునిగా దమ్ము చెన్న కేశవులు, పీసీపల్లివల్లి అధ్యక్షునిగా మేకల మాల్యాద్రిలను నియమించారు.

దుస్తుల పంపిణీ

కనిగిరి రూరల్: క్రిస్మస్‌ను పురస్కరించుకుని పేదలకు, చర్మకారులకు ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.రవికుమార్, సర్పంచ్ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

నేడు మాగుంట క్రికెట్ టోర్నమెంట్

కనిగిరి రూరల్: నియోజకవర్గ స్థాయి మాగుంట క్రికెట్ టోర్నమెంట్ పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ లను పార్టీ నేతలు విడుదల చేశారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకుల రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఎంపీపీ ప్రకాశంలు మాట్లాడుతూ యువతలో, క్రీడాకారుల్లో ఉత్సాహం, ఐక్యతను పెంపొందించేందుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి జిల్లా స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నారన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ. 50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌లకు ఒక్కొక్కరికి రూ.5 వేలు ఇస్తామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, తమ్మినేని సుజాతరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతంగుంట్ల కిషోర్, నాగూర్‌బీ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మం ఎంతో గొప్పది

పీసీపల్లి: అన్ని మతాల్లో హిందూ ధర్మం గొప్పదని సమరతా సేవా ఫౌండేషన్ సభ్యులు నార పెద్దగోపాలరావు తెలిపారు. మండల పరధిలోని గోపవరపువారిపల్లి రామాలయంలో శనివారం హిందు ధర్మ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం హిందు ధర్మ సమ్మేళనానికి సంబంధించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోవర్ధిని, కొప్పర్తి పెద్దిరెడ్డి ఉన్నారు.

ఏటీఎం పద్ధతి లాభదాయకం

కొండపి (సింగరాయకొండ): ప్రకృతి వ్యవసాయంలో ఏటీఎం విధానంలో సాగు చేయడం లాభదాయకమని ప్రకృతి వ్యవసాయం పెరిదేపి యూనిట్ అధికారి వై. రంజిత్ అన్నారు. శనివారం గ్రామ సమాఖ్య మహిళలకు ప్రకృతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది సుధారాణి, గౌతమి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

పామూరు: మండలంలోని వగ్గంపల్లె పంచాయతీ పరిధిలోని బసిరెడ్డిపల్లె ఎస్సీకాలనీ, నిమ్మచెట్లపల్లె గ్రామాల్లో శనివారం రూ.16 లక్షల అభివృద్ధి పనులకు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, నాయకులు భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. బసిరెడ్డిపల్లెలో రూ.10 లక్షల జీజీఎంపీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం, రూ.1.50 లక్షల ఎంపీపీ నిధులతో డీబీబోర్ ఏర్పాటు, నిమ్మచెట్లపల్లెలో రు.5 లక్షల జీజీఎంపీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్. సెంట్రింగ్‌చాంద్‌బాషా, కోఆప్షన్ నాయబ్‌రసూల్, సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

గుడ్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని ఎంపీపీ పులి రమేష్ అన్నారు. మండలంలోని దప్పళంపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సబ్సిడీతో అందిస్తున్న పథకాలతో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకొని జీవనోపాధులు పెంచుకోవాలన్నారు. ఎంపీడీఓ రాజశేఖరరావు, ఏఓ రవికుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తంగా ఉండాలి

కనిగిరి రూరల్: కరోనాపై జాగ్రత్తగా ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సృజన, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ కరోనా వేగంగా వ్యాప్తి చెందుతుందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ బీపీ, సుగర్, క్యాన్సర్, వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. జ్వరం, జలుబు, దగ్గు, లక్షణాలు కన్పిస్తే వెంటనే సమీప ఆస్పత్రుల్లో పరిక్షలు, చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు.

జరుగుమల్లి విద్యార్థికి అభినందనలు

జరుగుమల్లి: జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. నితీష్ ఎలెక్ట్రిసిటీ ఫ్రం స్పీడ్ బ్రేకర్స్ అనే అంశం పై జిల్లా స్థాయి లో ద్వితీయ బహుమతి అందుకున్నారని హెచ్‌ఎం మర్రిబోయిన శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థితో పాటు గైడ్ సి.హెచ్. జయంతిబాబుని పాఠశాల అభినందించారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

టంగుటూరు: పంచాయతీ పరిధిలోని వెంకటాయపాలెంలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తామని సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖోఖో విజేతలుగా కనిగిరి విద్యార్థినులు

కనిగిరి రూరల్: నాగార్జున యూనివర్శిటీ స్థాయి ఖోఖో పోటీల్లో కనిగిరి ఎంఎస్ఎం (జీ అండ్‌వైపీఎస్) డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఈ నెల 21, 22 తేదిల్లో పల్నాడు జిల్లా నరసారావు పేటలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో జరిగిన నాగార్జున విశ్వ విద్యాలయ మహిళా ఖోఖో పోటీల్లో కనిగిరి ఎంఎస్ఎం విద్యార్థులు, నరసరావు పేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులపై 15–4 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు కల్లం హరినాథ్‌రెడ్డి మెమోరియల్ వెండి కప్పును కనిగిరి విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు పీడీ, జిల్లా ఖోఖో సంఘ ప్రధాన కార్యదర్శి బి కాశివిశ్వనాథరెడ్డి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌లు ఏలూరి సుబ్బారావు, ఏలూరి నరేన్‌చౌదరి, పీడీ శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

ట్యాబ్‌ల పంపిణీ

జరుగుమల్లి: ఎంపీపీ బెల్లం నిర్మల కె. బిట్రగుంట కేజీబీవీలో 8 వ తరగతి చదువుచున్న 39 మందికి, కె.బిట్రగుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 33 మందికి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. బెల్లం సత్యన్నారయణ, ఎంఈఓ డోలా శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ నాదెండ్ల స్రవంతి, హెచ్‌ఎం కె. లక్ష్మీ నారాయణ, పీడీలు హెప్సీబా, బి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షిక వేడుకలు



ఆలయ ప్రాశస్త్యం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని బోయమడుగుల పట్టాభిరామస్వామి ఆలయ 150వ వార్షిక వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు సీతా రామ లక్ష్మణ, హనుమంతుని మూల విగ్రహ, ఉత్సవ మూర్తులకు అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పి.వెంకటరామిరెడ్డి స్వీయంగా రచించిన ఆలయ ప్రాశస్థం, నిష్కామ కర్మయోగి పిచ్చిరెడ్డి నవ్యచరితం, స్వామి సంకీర్తనల పుస్తకాన్ని ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామపెద్దలతో కలిసి ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సర్పంచ్ బొట్లా చిరంజీవి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి పాల్గొన్నారు.